# భాగ్యదర్శి

పులాపు బాలకేశవులు

మేఘాలు మత్తుగా కదులుతున్నాయి. ఆకాశం మబ్బుమబ్బుగా ఉంది. తూరీగలు పోటీ పడి ఎగురుతున్నాయి. చల్లగా గాలి రివ్వున వీచి చెంపలు నిమిరి, అల్లరిగా జుట్టును చెరిపి పరిగెత్తి పారిపోతోంది. ఇప్పుడో, మరికాస్సేపట్లోనో వాన వచ్చే సూచనలు. చేతిలోని ఖాళీ టీ కప్పుని కళ్ళకి ఆన్చుకున్న ఆ నులి వెచ్చదనంలోని ఆనంధానుభూతిలో మనసు ఎక్కడో తేలిపోతోంది.... ఒకే ఒక్కసారి ఎగాదిగా చూసి లెక్కలేని ఊహలలో చిక్కుకుంది ప్రేయసీ.... క్యాసెట్‌లో మృదుమధురంగా శ్రుతి పీయంగా బాల సరస్వతి.

కిర్రుమని గేటు చప్పుడు!

'సీతా ఉన్నావా లేదా తల్లీ!' గాయత్రి గొంతులో అపశృతి, మేఘాల తేరుమించి ధబ్బున బండరాయి మీద పడ్డట్లయింది.

"ఏం కలల రాకుమారీ... ఏం చేస్తున్నావ్?" గాయత్రి లోపలికి వచ్చి బర్రున కుర్చీ లాక్కుని ధన్‌మని హ్యాండ్ బాగ్ టీపాయ్ మీదకి విసిరేసి.... "ఆ కిటికీ వదిలి నువ్వా ఇలా వచ్చి కూర్చో... నీతో అర్జంటుగా మాట్లాడాలి." అంటూ ఇంకో కుర్చీ బర్‌్రమని లాగింది.

ప్రాణం ఉసూరుమంది. ఏం మనిషిది. మంచి స్నేహితురాలే గానీ చేసే పనిలో కాస్త సున్నితత్వం కూడా లేదు. అరుపులు చప్పుళ్ళు, ఆర్భాటం ఎక్కువ. కాలేజీ నుంచి రాగానే కిటికీలో కూర్చుని టీ తాగుతూ రిలాక్స్ అవడం నాకలవాటు. అందుకే కిటికీ వదలకుండానే "ఊ! ఏదో ఇంకాస్సేపట్లో చల్లగా హాయిగా వర్షం వస్తుందనుకుంటే గాలి దుమారంలా నువ్వొచ్చావు. ఏమిటి కథ?" అనడిగాను.

"అను... అను.... ———— గా లి ———— దుమారం అను. సుడిగాలి అను. నవ్విన నాప చేనే పండుతుందిలే." అంటూ నా కోసం లాగిన కుర్చీలో రెండు కాళ్ళూ జాపి కూర్చుంది.


నవ్వొచ్చింది. "నువ్వీ జన్మకి మారవే. ఎక్కడున్నాడో ఏ పూజలు చేస్తున్నాడో! వరమానవుడు."

"వరమానవుడా వాడెవడు?"

"వాడూ, వీడూ అనకు. కళ్లు పోతాయ్. నీక్కాబోయే వరుడు."

"ఓహో! నాకేమీ! నా లాంటి భార్య దొరకాలంటే ఆషామాషీ అనుకున్నావా? దాన్నలా వదిలేస్తే నా చేత నలభై నాలుగు నందికేశుని నోములు చేయిస్తుంది. అందుకే స్పీడ్ బ్రేక్ చేస్తూ. అతిథి మర్యాద లేవైనా చేయించుకుంటావా? కాఫీ, టీ వగైరా...."

"ఏం వద్దు. ఇప్పటికే ఈ శరీరం మోయలేక పోతున్నాను. ఇవాళ పొద్దుటి నుంచీ డైటింగ్



మొదలెట్టాను. ఇంత దాకా ఆరు టీలు. ఏడు కాఫీలు అయ్యాయి. బ్రేక్ ఫాస్ట్ - లంచ్ గాక."

"హతోస్మి! సరే ఇంక నువ్వు డైరెక్ట్‌గా విషయంలోకిరా సుగాత్రీ."

"నేను జీవితంలో చాలా దెబ్బ తిన్నాను సీతా."

"ఇదుగో, ఊరికే జోకులెయ్యకు. నీ దెబ్బకు అవతలి వాళ్ళు ఢాంమ్మనకుంటే చాలు. కిల్లర్ రాణివి నువ్వు. అయినా నాకు తెలిని నీ ప్రత్యేక జీవితం ఏమిటి? వింతగా మాట్లాడకు."

"సరే నేనేం చెప్పినా నీకు తమాషాగానే ఉంటుందిపుడు. నే వస్తాను. మిగతా విషయాలు తర్వాత ఎప్పుడైనా చెబుతాను వస్తాను. మెల్లిగా లేచినా దాని చేతి విసురుకి పక్కనే టీపాయ్ మీదున్న ఫ్లవర్ వాజ్ పెద్ద శబ్దంతో కిందపడింది. ఇత్తడిది కనుక బతికిపోయింది. ఏ గాజుదో, పింగాణిదో అయితే ముక్కలై చచ్చేది.

"సారీ సీతా! నే వంగి తీయలేను. ఫ్లవర్ వాజ్ తర్వాత సర్దుకో. మళ్ళీ ఓ వారంలోగా పలకరిస్తాను."

"సారీ నేనే చెప్పాలి. సరదాకి అలా అంటున్నావేమో అనుకున్నాను. నీ ధోరణి చూస్తుంటే చాలా సీరియస్ మేటరేననిపిస్తోంది. కూర్చో గాయత్రీ, నిదానంగా మాట్లాడుకుందాం." అనవసరంగా దాన్ని ఆట పట్టించినందుకు నా గొంతులో పశ్చాత్తాపం.

"ఛట్, అలాంటిదేం లేదు. వారంలోగా పలకరిస్తానన్నాగా! బై.... గేటు గడియ ధడాలుమని తీసి ఏయ్ ఆటో! అని రీసౌండు వచ్చేలా అరుస్తూ రోడ్డు దాటింది గాయత్రి.

విషయం అంతు బట్టని నేను ఏమై ఉంటుందా? అని ఆలోచిస్తూ మెల్లిగా గేటు వేసి వచ్చాను.

✳ ✳ ✳

"సీతా డియర్."

ఆ రోజు నీతో ఎన్నో చెప్పుకోవాలని వచ్చాను. కానీ నువ్వు వేరే మూడ్‌లో ఉన్నావు. అయినా సున్నితమైన విషయాలు సముఖాన చెప్పడం కంటే ఇలా చాటు మాటు రాయబారాలు చేయించడమే మంచిదనిపించింది. సీతా! ఇంతవరకు నీ దగ్గర నేనేం దాచలేదు. కానీ నీకు తెలిని నన్నెప్పుడూ బాధపెట్టే నా పర్సనల్ ఫీలింగ్స్ నీకు చెప్పి నిన్ను బాధ పెట్టడం ఎందుకని ఇన్నాళ్ళూ ఆగాను. కానీ ఇప్పుడు తప్పదు. ఎన్ని వాయిదాలు వేసినా ఎన్ని దొంగ వేషాలు వేసినా నా జీవితంలో ట్రాజడీని తప్పించుకోలేక పోతున్నాను. తల్చుకుంటే నువ్వు తప్పించగలవ్. తప్పిస్తావా సీతా! నాకు తెలుసు నేనడిగితే కాదనవు. ఐనో యు ఆర్ మై ఓన్లీ బెస్ట్ ఫ్రెండ్. విషయంలోకి రమ్మని విసుక్కుంటున్నావు కదూ! టెలిపతితో నాకు తెలుస్తోందిలే!

సీతా, నాలుగు నెలలుగా నలుగుతున్న నా పెళ్ళి సంబంధాన్ని మా వాళ్ళు నేను మీ ఇంటికొచ్చే ముందు రోజే ఖాయం చేశారు. పెళ్ళి కొడుకు అందగాడు, భావుకుడు, రచయిత, కవి, ఏజిస్ ఆఫీస్‌లో సెక్షన్ హెడ్. మనిషి శాలరీ రెండూ హాండ్ సమ్. నేనెన్ని అభ్యంతరాలు చెప్పినా, ఈ నాలుగు నెలల్లోగా నేనెంత తిప్పి కొట్టినా నన్ను తప్ప ఇంకెవర్నీ పెళ్ళాడనని భీష్మించుకున్నాట్ట. అంత మంచి సంబంధాన్ని వదులుకోడం, వద్దనుకోడం నా తల తిక్క ఒళ్ళు పొగరుగా తీర్మానించి అమ్మానాన్న ఈ పెళ్ళి ఖాయం చేసేశారు. ముహుర్తాలు వచ్చే నెల్లోనే. కానీ సీతా నీ మీద ఒట్టు నాకీ పెళ్ళి వద్దు. ఎలాగైనా తప్పించవూ! ఉంటాను.

నీ గాయత్రి


ఉత్తరం ఒకటికి పదిసార్లు చదివాను. అందులో గూడార్థం ఏమైనా ఉందేమోనని. ప్చ్! ఏం బోధపడలేదు. దాని బాధేంటో అర్థం కాలేదు. నాకు చాలా దిగులుగా అన్పించింది. అంతకుమించి విసుగేసింది. ఇన్నాళ్ళుగా ఇంత దగ్గరగా ఉంటున్నా దీన్నెలా అర్థం చేసుకోవాలో మాత్రం అంతు పట్టలేదు. ఒక్కోసారి కాగితం మీద అక్షరాలు చదివినంత తేలిగ్గా దీన్ని దీని భావాలని చదివేయొచ్చనుకుంటాను. ఇంకోసారి ప్రతి పదానికీ అర్థం తెలిసినా, భావం మాత్రం బోధపడని నారీ కేళపాకం కాదు. కాదు పాషాణ పాకంలా అన్పిస్తుంది. గాయత్రి పెళ్ళికి వ్యతిరేకా అంటే అదేంలేదు. అనేక సార్లు తన పెళ్ళి గురించి తనే హాస్య మాడుతుంది. నా పెళ్ళికి పూల మాలల్తో పాటు ఒక చాక్లెట్ మాల వేసుకుంటే హాయిగా ఒక్కోటీ తింటూండచ్చు. లేకపోతే అంత సేపూ బోర్ కొట్టదూ.... లాంటి జోక్స్ తరచూ వేస్తుంది. పోనీ పెళ్ళి కొడుకు వికారంగా ఉంటాడా అంటే స్వయంగా తనే అందగాడని చెప్తోంది. సామాన్యంగా కాబోయే భర్తలో ఎలాంటి లక్షణాలు ఉండాలని కోరుకుంటారు యువతులు? చాలా సేపు ఆలోచించా. అందమూ, మంచితనమూ మంచి ఉద్యోగమూ! ఇంతకు మించి ఇంకేం కావాలి? పైగా అతనిలో అడిషినల్ క్వాలిపికేషన్‌గా రచయిత కూడా అనిరాసింది. దీనికి నిజంగా పిచ్చి కాకపోతే ఇలా ఎందుకు అభ్యంతరపెడ్తుంది? కాళ్ళ వరకూ వచ్చిన బేరం కాశీ పోయినా దొరకదట. కోరి తననే చేసుకుంటానంటే చులకనా దీనికి అనుకున్నాను. మళ్ళీ ఉత్తరం రాసేకంటే వెళ్ళి కలిస్తే విపులంగా మాట్లాడుకోవచ్చు.

✳ ✳ ✳

రెండో రోజు గాయత్రి దగ్గరికి వెళ్ళాను. కానీ అది ఇంట్లో లేదు. వాళ్ళ ఇంట్లో అందరితోనూ నాకు కావాల్సినంత చనువుండటంతో వాళ్ళ అమ్మగారు పెళ్ళి కొడుకు వివరాలు అన్నీ చెప్పారు. చాలా గొప్ప సంబంధం. అది చేసుకున్న పూర్వ పుణ్యం కాకపోతే ఇలాంటిది దొరకదు. ఈ కాలప్పిల్లల్లా తాగుడు కాదుగదా, కనీసం సిగరెట్ కూడా అలవాటు లేదమ్మా.... అంటూ చెప్పారు ఆంటీ.

ఆంటీ! అయినా.... గాయత్రిని కనుక్కున్నారా. దానికిష్టమో లేదో...... అన్నాను తడబాటుగానే. ఎందుకంటే అది అన్ని విధాలా తగిన సంబంధమని నమ్మాను గనుక.

ఏంటమ్మా సీతా! నువ్వు కూడా దానికి వంత పాడాలనే ఉన్నావు? ఏ తల్లిదండ్రులైనా పిల్లలు సుఖ పడాలనే కోరుకుంటారు. ఇంతకంటే యోగ్యమైన సంబంధం వెయ్యి జన్మలెత్తితే మాత్రం వస్తుందా? అమృత భాండాన్ని కాలదన్నుకునే వెర్రి తనమమ్మా దానిది. నువ్వే



నచ్చు చెప్పాలంటూ....ఆంటీ కూడా బాధ్యతని నా మీదే వేశారు. నాకు చాలా తృప్తిగా ఒకింత గర్వంగా కూడా అన్పించింది. అలాగేనని ఇంకాసేపు మాట్లాడి ఇంటికొచ్చేశాను. ఒకవారం ఇట్టే గడిచిపోయింది. గాయత్రి గురించి ఆలోచిస్తూనే ఉన్నాను. ఆదివారం అదే ఇంటికొచ్చింది. పలకరింపులయ్యాక.

"ఇంతకీ కథ ఎంత వరకూ వచ్చింది? పెళ్ళి మరో గంటలో అనగా పారిపోవు కదా? అన్నాను."

నా భుజం మీద ఠపీమని చరిచింది... "అబ్బా! ఎంత దెబ్బే? మా పనిపిల్ల ఉంటే ఆ చప్పుడికి విమానం కాబోలని చూట్టానికి పరిగెత్తేది అన్నాను.

గాయత్రి నవ్వి, విండో ఎందుకు తెరిచుంచావు? వాడు చూడు ఇటే చూస్తున్నాడు. అంటూ లేచి ధన్‌మని తలుపులు మూసింది.

"ఎవరో తలుపులు కొట్టినట్లున్నారు చూడు సునీ! అంటూ అమ్మ ఒక్క గావుకేక పెట్టింది. ఆ కిటికీ మూసిన శబ్దానికి, పాకిస్తాన్ ఇండియా మీద బాంబ్ విసిరినా ఇంత శబ్దం రాదేమో అన్నాను. ఏడ్చావులే, నీ మనసు మరీ గాజు పూసంతసుకు మారమయితే ఎలా? అంది. "సర్లే విషయం చెప్పు... నా అనుమానం నీకేదో ఎఫైర్ ఉంటుంది.

"ఉంటే గింటే నీతోనే..."

"నేను అమ్మాయినైపోయాకదా! ఇంతకీ నాకు తెలియని నీ మానస చోరుడెవరు?"

"ఏంటేవ్! సినిమా డైలాగులు మాట్లాడ్తున్నావు?"

"అయితే ఒప్పుకోవా?"


"నిజమయితేనేగా ఒప్పుకోడానికి. నాలో అలాంటి వికారాలు ఇంతవరకూ తలెత్త లేదు."

"మరి శంతన్ ఎందుకు నచ్చలేదు? అమ్మ చెప్పిన దాన్ని బట్టి అతను అన్ని విధాలా ఉత్తముడే అన్పించాడు. పైగా చాలా హాండ్‌సంగా ఉంటాడన్నావు.



## టాలెంట్

హృతిక్ రోషన్ తనను కేవలం డాన్సింగ్ హీరోగా మాత్రమే చూస్తున్నారని, కానీ టాలెంట్ ఉన్న నటుడిగా నన్ను నేను నిరూపించుకుంటానని సవాల్ చేస్తున్నాడు. 'మీరు నటించిన చిత్రాలు వరుసగా పరాజయం పొందడానికి కారణం ఏమిటి' అని అడిగితే నేను డాన్సింగ్ స్టార్‌నే. ఇందులో సందేహం లేదు. కానీ సూరజ్ బర్జాత్యా చిత్రం మై ప్రేమ్‌కా దీవానా హూ'లో ఒక్క డాన్స్ కూడా లేదు. ఇది ఒక ఛాలెంజ్‌గా తీసుకుని నటిస్తున్నాను. ఈ చిత్రంతో బాలీవుడ్‌లో నిలబడగలనన్న నమ్మకం నాకుంది' అంటున్నాడు హృతిక్.



"అదీ తల్లీ! అక్కడే వచ్చింది చిక్కంతా."

నాక్కాస్త అయోమయంగా అన్పించింది.

"ఏమే అందంగా ఉంటే చేదా? తంతే పోయి బూరెల బుట్టలో పడ్డట్టు.... మన్మథ సమానుడొచ్చి తానే మనువాడతానంటే.

"కొత్తగా టీ.వి తెలుగు నాటికలు ఎక్కువగా చూస్తున్నావా ఏం?" అంది గాయత్రి.

నేను నవ్వుతుంటే గాయత్రి నీతా! ఎప్పటికైనా పెళ్ళి చేసుకోక తప్పదు. నిజమే నాకేం పెళ్ళంటే హేట్రెడ్ లేదు. కాకపోతే.... అసలేమయిందంటే అతన్ని చూడగానే నేనూ ఎట్రాక్ట్ అయ్యాను. ఆ తర్వాత వాళ్ళ నాన్న, మా నాన్న కొంత సేపు మాట్లాడుకోమని మా ఇద్దరీన్న వదిలేసి వాళ్ళంతా బయటికెళ్ళారు అని చెప్పి ఆగింది.

నాకు చిరు చెమటలు పట్టాయి. కొంపతీసి నీ చెయ్యి పట్టుకున్నాడా అప్పుడే?

తనేదో గొప్ప సస్పెన్స్ సృష్టించినట్లు నవ్వి.... "ఛ ఛ.... కాదు, కానీ ఏం చెప్పాడో తెలుసా? ముగ్గురు భామలు తన వెంట పడ్డారని, అయినా వాళ్ళెవరూ తన మనసుని ఆకట్టుకోలేదని..."

"నీకు నిజంగా లూజే అన్పిస్తోందే వెంటపడినంతలో తోక ఊపే బలహీనుడు గాక అపరప్రవరాఖ్యుడు దొరికినందుకు సంబరపడక."

## ఆర్తికి కితాబు

ఆర్తీ అగర్వాల్ తనకు సరైన జోడీ అని, ఆమెలో అచ్చ తెలుగు అందం ఉందని మహేష్ కితాబు ఇచ్చాడు. ఇప్పటివరకూ అతనితో నటించిన అందరి హీరోయిన్లు మహేష్ కంటే పెద్ద స్థాయిలో ఉన్నారని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. అయితే ఆర్తి, మహేష్‌ల జోడి చూడముచ్చటైన జోడీగా టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి.

"ఆ గొప్పలే అసలా ప్రేమ కథలు నాతో చెప్పాల్సిన అవసరమేముంది. అనవసరంగా నన్ను టెన్షన్లో పెట్టాడు.

"ఇందులో టెన్షనేముంది?"

"అతనికసలు చెప్పడం రాదు లేవే. ఎలా చెప్పాడంటే...."

"కనిపించిన ప్రతి ఆడపిల్లా తన చుట్టూ తిరుగుతుందన్నాడా?

ఊహూ అతని ఉద్దేశం అదికాదు. అతనలా అన్లేదు కానీ నాకు మాత్రం అలాగే అన్పించింది. ఎందుకంటే అంత అందంగా ఉంటాడు కాబట్టి.

ప్చ్..... నీకు బుర్ర పెట్టడం మర్చిపోయాడు. అన్నాను పైకి వేలు చూపి.

ఇంతకీ శంతన్ ఆ విషయం నాతో ఎందుకు చెప్పాడో తెల్సా. నన్ను పొగడాలనట. ఎవరి బుట్టలోనూ పడని వాడు నన్ను మాత్రమే... గాయత్రి చాలాసేపు నవ్వింది. కన్యాశుల్కంలో లొట్టి పిట్టంటూ నవ్విన సావిత్రిలా.

నేనూ నవ్వాను. ఇంతకీ మంచి వాడేనంటావా? అన్నాను.


"ఆ.... ఆ.... చాలా ఎంక్వయిరీ చేశాను. అతని కజిన్ని మంచి చేసుకుని చాలా విషయాలు రాబట్టాను. రాముడు బుద్ధిమంతుడు అన్నట్లు శంతన్ మంచివాడే" అంది.

నువ్వు మాత్రం పిడుగువే. నీకు తొందర పాటెక్కువ అన్నాను ఎటో చూస్తూ.

అంతే! మరో ఇరవై రోజుల్లో మంచి ముహూర్తం కూడా కలిసొచ్చేసింది.

* * *

శంతన్, గాయత్రిల వివాహం బంధుమిత్రుల సమక్షంలో రంగరంగ వైభవంగా జరిగిపోయింది. పెళ్ళయ్యాక అంతా భోజనాలు చేసే వేళ.... నేను, వనజ, కవిత, మీనాక్షి, గాయత్రితో ఏవో కబుర్లు



చెబుతూ కూర్చున్నాం దాని గదిలో.

నిజంగా మీ ఆయన మన్మధుడేనే గాయత్రి అంది కవిత.

ఏమరుపాటుగా ఉన్నావంటే అతన్ని ఎవరో ఒకరు ఎగరేసుకుపోతారే తల్లీ అంది వనజ.

నీ వాలకం చూస్తుంటే నువ్వే ఆ పుణ్యం మూట కట్టుకునేలా ఉన్నావ్ అంటూ ముసి ముసి నవ్వులు నవ్వింది గాయత్రి. దాని సంతోషం చూశాక ఈ పిల్లేనా పెళ్ళికి ముందు నాకీ సంబంధం వద్దంటూ గోల చేసింది అని నాకన్పించింది.

ఆ అమ్మాయిలో ఏం చూసి చేసుకున్నాడ్రా మనోడు? నిజం చెప్పాలంటే ఆ అమ్మాయి వీడికి భార్యలా అన్పించలేదు. చూసినోళ్ళు ఆడికావిడ అక్కో వదినో అనుకుంటారు తప్ప పెళ్ళామంటే చస్తే నమ్మరు. పక్క గదిలోంచి వినబడుతున్న మాటలు మా చెవులకు శూలాల్లా తాకడంతో మేమంతా ఒక్క క్షణం నివ్వెరబోయాం. మా పరిస్థితే ఇలా ఉంటే ఇంక గాయత్రి విషయం చెప్పేదేముంది? దాని ముఖం తెల్లగా పాలిపోయింది.

అవును బాబాయ్! లక్షల కట్నాలతో లక్షణమైన సంబంధాలు వస్తే తిరగ్గొట్టి మీ మేనల్లుడు ఈ రంభను ఏరికోరి చేసుకున్నాడట. కుర్ర వెధవ వాడికి తెలియక పోయినా వాళ్ళ అమ్మా నాన్నల తెలివి తేటలేమయ్యాయ్? అంటున్నాడింకొకఆయన. చిన్నగానే మాట్లాడుకుంటున్నా మరీ పక్కగదే కావడం వల్ల స్పష్టంగా విన్పిస్తున్నాయి వారి మాటలు. పెళ్ళి కూతురి గది పక్కనే ఉందని తెలిస్తే వారలా మాట్లాడక పోయేవారేమో! నిస్సంకోచంగా మాట్లాడేసుకుంటున్నారు.

గాయత్రి మా వంక బేలగా చూస్తూ బావురుమని ఏడ్చేసింది. అంతలో అప్పుడే బస్సు దిగి వచ్చిన తన క్లోజెస్ట్ ఫ్రెండ్‌కి గాయత్రిని పరిచయం చేయాలని అతన్ని వెంట బెట్టుకొని ఆ గదిలో కొచ్చాడు శంతన్. వస్తూనే గాయత్రి ఏడ్పు చూసి "ఏమైంది? ఏంటీ గాయత్రీ ఎందుకేడుస్తున్నావ్?" అంటూ ఆదుర్దాగా ప్రశ్నించాడతను.

గబగబ కళ్ళు తుడుచుకుని "అబ్బే ఏం లేదు.... ఏం లేదు." అంది గాయత్రి.

స్నేహితుడితో పరిచయాలు పూర్తయ్యాక అతన్ని తీసుకుని అవతలికి వెళ్ళాడు శంతన్. వెళ్ళిన వాడు కొన్ని నిముషాల తర్వాత మళ్ళీ ఒంటరిగా తిరిగి వచ్చాడు. "ప్లీజ్.... మీరైనా చెప్పండి మా గాయత్రి ఎందుకేడుస్తోంది?" అంటూ మా అందరి వంకా అభ్యర్థనగా చూస్తూ అన్నాడతను. అతని ముఖంలో దిగులు కొట్టవచ్చినట్లు కన్పిస్తోంది. కొన్నిగంటల క్రితం వరకూ అపరిచిత వ్యక్తులుగా నున్న ఆ ఇద్దర్నీ పెళ్ళి, ఇంత స్వల్ప వ్యవధిలోనే మా అనుకునేలా చేయగలదా అని ఆశ్చర్యపడ్డాను నేను. కాని అతని హావభావాల్లో కృత్రిమత్వం లేదు. భాగస్వామి దుఃఖంలో పాలు పంచుకోవాలన్న ఆరాటం స్పష్టంగా కనబడుతోంది. ఆమె బాధ పడటం అతన్ని తీవ్రంగా గాయపరిచినట్లుగా నాకర్థమైంది.

ఏం లేదండీ! పెళ్ళయిపోయిందిగా. మా స్నేహితురాళ్లందరినీ పూర్వంలా కలుసుకోలేనని బాధపడుతుందీ పిచ్చి మొద్దు. వాతావరణాన్ని తేలిక చేసేందుకు చిన్నగా నవ్వుతూ చెప్పాను నేను.

శంతన్ గాయత్రి వైపే తిరిగి అవునా అన్నట్లు చూశాడు. గాయత్రి తలవంచుకుంది.

పెళ్ళయినంత మాత్రాన నేను నా స్నేహితులెవ్వరినీ దూరం చేసుకోబోవడం లేదే? మరి నువ్వు మాత్రం ఎందుకు దూరం చేసుకోవాలి గాయత్రి... అయినా మనం సిటీలోనే గదా ఉండేది. ఇంతకు ముందులాగే నువ్వు వీళ్ళందరితో హాయిగా కాలక్షేపం చేయొచ్చు. అన్నాడు శంతన్ నవ్వుతూ.

ఆ సాయంత్రం గాయత్రికి ధైర్యం చెప్పి ఇంటికి బయలుదేరిన నాకు పెళ్ళి వారి ఇంటి ముందే ఉన్న బస్ స్టాప్‌లో ఓ ఇద్దరు పెద్ద ముత్తయిదువులు మాట్లాడుతూ కన్పించారు. వాళ్ళూ పెళ్లికి వచ్చినవారే. వాళ్ళ మాటల్ని బట్టి మగపెళ్ళి వాళ్ళ తాలూకు అని అర్థమైంది.

రత్నంలాటి పిల్లాడికి ఆ పిల్లనెలా కట్టబెట్టాడమ్మా వాళ్ళ నాన్న?

అవునవును. కాకి ముక్కుకు దొండ పండు సామెత అంటే ఇదేనేమో అయినా డబ్బు పోస్తే ఈ రోజుల్లో ఎలాంటి అవకరాలైనా కప్పెట్టుకు పోతాయొదినా....


ఆ సంభాషణ విని నా బుర్ర తిరిగిపోయింది. అందగాడైన మొగుడు దొరికినందుకు గాయత్రి జీవితం కళకళలాడుతుందని అనుకున్నానుగానీ అతని అందమే దాని పాలిటి శత్రువవుతుందని కలలో కూడా భావించలేకపోయాను. గాయత్రి కూడా బహుశా అలాంటి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధపడుతూనే అన్ని సార్లూ నాకు చెప్పుకుందామని వచ్చినట్టు అప్పుడుగాని అనిపించలేదు. పెళ్ళికి ముందే దానికి కాస్త ధైర్యం చెప్పి ఉంటే ఈ నాడు వీళ్ళ మాటలని లెక్క చేసి ఉండేది కాదు కదా! అనే ఓ పశ్చాత్తాప భావం

## బ్యాడ్ హాబిట్

యువ హీరో ఉదయకిరణ్‌కు ఒక బ్యాడ్ హాబిట్ ఉంది. చెప్పిన టైంకి రాకపోవడమే. ఈ విషయంలో రాజకీయనాయకుల తర్వాత తెలుగు సినిమా హీరోలే దిట్ట. మరీ ముఖ్యంగా ఈ విషయంలో ఉదయ్‌కిరణ్ ఆరితేరాడు. ఆయన నటించిన సినిమాకు సంబంధించి ఏ కార్యక్రమానికైనా ఉదయ్ టైంకి రావడం అనేది ఇంతవరకు జరగలేదు. లేటుగా రావడమే కాకుండా 'సారీ అండీ లేట్‌గా వచ్చాను. ఎవరూ ఫీల్ కావద్దు' అంటూ మొదలుపెట్టి చెప్పిందే పదిసార్లు చెబుతాడు.

## యోగా క్లాస్

రామ్‌గోపాల్ వర్మ లేటెస్ట్ ప్రియురాలు అంత్రామాలి, నసీరుద్దీన్‌షా, కొరియోగ్రాఫర్ అషోక్ సెలియన్‌లతోపాటు అయ్యంగార్ యోగా క్లాసెస్‌లో చేరిందట. అంత్రామాలీ వంపు సొంపులు బాగా కనిపించడానికి గల రహస్యం ఏంటో బాలీవుడ్‌కు తెలిసిపోయింది. ఇక యోగా క్లాస్‌లకు ముంబాయిలో డిమాండ్ పెరగటం ఖాయం.



## పాయసం పద్యాలు

### జగద్గీత

చావు
అలసట లేని నిద్ర!
పుట్టుక
వెతల బతుకు ముద్ర!

**రెండు వసంతాలు**

ఎదలో ఎగసిన సంతోషం
పెదవులు దాటి సాహిత్యం!
మనసు పులకింతల శ్రుతులు
తరంగాలై సంగీతం!

**డప్పుల పాటలు!**

సినిమాల్లో ఒకప్పుడు సంగీతం
మధురాతి మధురం
ఇప్పుడంతా డప్పుల చప్పుడు
విన లేక చస్తున్నారు జనం

**పుష్ప స్వగతం**

నవ్వకు నా బతుకును చూసి
పువ్వునై గర్వంగా విరబూసి
ఒకప్పుడు ఘనంగా బతికేసి
రాలిపోయా నీ లాగే భ్రమసి!

**- పాయసం సుబ్రహ్మణ్యమహర్షి**

---

లాంటిది రేగింది నాలో. పెళ్ళయిన వెంటనే వచ్చిన ఆషాఢమాసం కారణంగా గాయత్రిని పుట్టింటి దగ్గరే ఉంచారు అత్తగారు.

* * *

ఓ సాయంత్రం మళ్ళీ మబ్బులు పట్టిన మునిమాపు వేళ మా ఇంటికొచ్చింది గాయత్రి. మెడలో నల్లపూసలు కాళ్ళకి మెట్టెలే కాకుండా ఎప్పుడూ దాని తల్లో చూడని నిండైన మల్లె చెండుతో ఓ కొత్త అందాన్ని సంతరించుకుంది గాయత్రి. అనిపించింది నాకు దాన్ని చూడగానే. కానీ అంతలోనే ఆ రోజు పెళ్ళిలో చాలా మంది అన్న మాటలూ, అటుపైన దాని భర్త రూపం కూడా కళ్ళముందు కొచ్చేసింది.

ఏమే నీతా! ఈవాళా అదే వాతావరణంలో వచ్చినట్టున్నాను. కలలిప్పుడే మొదలవుతున్నాయా? పూర్తయ్యాయా? అంటూ అక్కడే కుర్చీలో కూలబడింది. దాని మాటల్లో మునుపటి చలాకీ తనం కనిపించలేదు.

ఛ.... ఛ..... అదేం లేదే. అసలు నేనే మీ ఇంటికొద్దామనుకుంటున్నాను. ఏం చేస్తున్నారు? పెళ్ళి హడావిడి తగ్గిందా? శ్రీవారు ఉత్తరం రాశారా? అని అడిగాను.

శ్రీవారి కన్నముందు నేనే రాశానే నీతా. ఏమనో తెలుసా? ఆ రోజు అందరూ అనుకున్న మాటలు ఎంత బాధాకరమైనవైనా నిజాలే కదా! అసలు మొదట్నించీ నా అందం మీద నాకు నమ్మకం లేకే కదా నేను పెళ్ళే చేసుకోను మొర్రో అంటున్నాను. మరి అలాంటి నవమన్మథుడు నన్ను ఏరికోరి చేసుకోడానికి కారణమేమిటీ? అసలు మీరిష్టపడే చేసుకున్నారా? లేక ఏమయినా బలవంతమా? దయచేసి నిర్మొహమాటంగా చెప్పండని ప్రార్థిస్తూ లెటర్ రాశాను.

అబ్బబ్బా! నీకంతా ఖంగారేనే గాయత్రీ. కాపురానికెళ్ళాక కొన్నాళ్ళ పాటు అతన్ని అబ్జర్వ్ చేస్తే నీకే తెలిసేది కదా! నిజానికి పెళ్ళిలో అతడి ప్రవర్తన చూస్తే నాకే మనిపించిందో తెలుసా? నువ్వు అతడి కోసం మాత్రమే పుట్టినట్టు, అతడు భావిస్తున్నాడనిపించింది సుమీ!

లేదు నీతా! ఇలా ఎంతోమంది అమ్మాయిలు మోసపోవడం చూస్తూనే ఉన్నాం. ఏముందీ ఆ నోటా ఈ నోటా నాకింకా పెళ్ళి కాలేదని తెలిసి, పెళ్ళయితే చాలని తల్లిదండ్రులు ఎంత కట్నమయినా ఇస్తారనుకోవచ్చు. లేదా ఆ తరువాత అవి కావాలి, ఇవి కావాలి అని వేధించి పుట్టింటికి పంపెయ్యొచ్చు.

ఓసి పిచ్చి మొహమా! అందమయిన అమ్మాయిల విషయంలో మాత్రం అలా జరగదని గ్యారంటీ ఏమిటి? డబ్బాశ అనేది ఉండకూడదుగానీ దానికి అందంతో పనిలేదు. అయినా ఇప్పుడు నీకేం తక్కువయిందనీ. పిచ్చి పిచ్చి ఆలోచనలేం పెట్టుకోక హాయిగా ఉండు. మరో నెల పోతే కంట్లో నల్లపూసవై పోతావని తెలుసుగానీ, నేను టీ తెచ్చే లోపుగా మంచి సినిమా సెలెక్ట్ చెయ్యి - పోదాం. అని పేపరు దాని చేతికిచ్చి టీ కలపడానికి వంటింట్లో కెళ్ళాను.

* * *

ఓ పదిరోజుల తరువాత ధన్ మని గేటు తోసుకుంటూ ఇంచుమించు పరిగెడుతున్నట్టు వచ్చింది గాయత్రి. దాని మొహంలోని వెలుగుకి థౌజెండ్ కాండిల్ బల్బ్ కూడా చాలదనిపిస్తోంది. చేతిలో ఏదో కాగితం ఉంది. వస్తూనే అది నా నోట్లో ఓ చాక్లెట్, చేతిలో ఆ కాగితాన్ని కుక్కింది. ముందిది చదివి, అప్పుడు మాట్లాడు. అంటూ కుర్చీలో కూలబడింది.

నా అందాల గాయత్రీ!

ఆశ్చర్యపోతున్నావా..... ఇలా సంభోదిస్తున్నానని మరింకెలా సంబోధించనూ? సంవత్సరం పాటు నీ గురించి తెలుసుకుని మనసుపడి పెళ్ళి చేసుకున్నది నువ్వు అందాల రాశివనే. మచ్చలేని నీ అమాయక హృదయ సామ్రాజ్యానికి నన్ను చక్రవర్తిని చేసినందుకు నేనెంత గర్విస్తున్నానో తెలుసా? కవిత్వం అనుకుంటున్నావా? కాదు డియర్! పచ్చి నిజం. నాకు కావలసింది మనసున్న మనిషి గాయత్రీ. అందమైన బురఖాలేసుకుని అపర పాషాణ సదృశ హృదయాలుగల స్త్రీలను నేను చాలా మందినే చూశాను. నా జీవితంలో నేను చూసిన ఎన్నో సంఘటనల్లో మచ్చుకి ఒకటి చెప్పమంటావా? నాకు వరసకి అన్న అవుతాడు రాజేంద్ర. కాలేజీలో చదివే రోజుల్లో కేవలం అందానికి ముగ్ధుడై స్వప్నని పెళ్ళి చేసుకున్నాడు. పెద్దల నెదిరించి పైసా కట్నం లేకుండా పేదింటి స్వప్నని పెళ్ళి చేసుకున్న రాజేంద్రకి ఆమె స్వభావం తరవాతగానీ తెలియలేదు. స్వప్న పేదరికంలో పుట్టినా అహంకారానికి మాత్రం లోటు లేదు. తనని ఏరి కోరి చేసుకున్న రాజేంద్రని కుక్కకన్నా హీనంగా చూసేది. వివరాలన్నీ నిన్ను కలిశాక చెబుతా కానీ అసలు విషయం ఏమిటంటే జీవితాన్ని రంగుల హరివిల్లులా ఊహించుకున్న రాజేంద్ర. అది అబద్ధమని తెలుసుకుని చివరికి ఆత్మహత్య చేసుకున్నాడు. అలా అని సౌందర్య వంతులంతా కఠినాత్ములని నేననను గాయత్రీ. సౌందర్యవతి అయినా, సామాన్య స్త్రీ అయినా మనసున్న మనిషి కావాలనుకున్నాను.

సస్పెన్స్ ఎందుకు గానీ నిన్ను కిందటి సంవత్సరం ఓ పెళ్ళిలో చూశాను. గలగల పారే సెలయేరులాంటి నీ ప్రవర్తన వెనుక నిర్మలమైన నీ అంతరంగం కూడా అలవోకగా కనిపించింది నాకు. ఆ తరవాత కూడా ఎంతో తెలుసుకుని నిన్ను ఏరికోరి చేసుకున్నాను. నీ ముఖం నీ మనసుకి దర్పణమై ఎన్ని అందాల్ని ప్రతిఫలింపచేస్తుందో తెలుసా ప్రియా ఇంక ఎప్పుడూ నేను అందంగా లేననీ లావుగా ఉన్నాననీ అనుకోకు. ఇంతకీ నన్ను నువ్వు మనస్ఫూర్తిగా ఇష్టపడ్డావా గాయత్రీ? జవాబు రాస్తావు కదూ! వద్దులే. అది అందేలోపుగానే మనం ట్రెయిన్‌లో కంపార్ట్‌మెంట్‌లో ఒకళ్ళ ఒడిలో ఒకళ్ళు ఒదిగి ఉంటాం. ఎందుకో తెలుసా? హనీమూన్‌కి సిమ్లా ట్రిప్ వేశాను. ఎల్లుండి పొద్దునే ఏడు గంటలకి నీ సమక్షంలో ఉంటాను. చూస్తాగా! రాగానే ఏం బహుమతి ఇస్తావో! ఉండనా మరి!

లవ్. యువర్సెవర్
శంతన్

ఆశ్చర్యం, ఆనందం నన్ను ఉక్కిరి బిక్కిరి చేశాయి. అమాంతంగా గాయత్రిని కౌగలించుకున్నాను. గాయత్రీ! నిజంగా నాకెంత సంతోషంగా ఉందో తెలుసా? ఇన్నాళ్ళూ నేను కూడా అందం ఉండటం ఆడ పిల్లలకు చాలా అవసరం అనుకున్నాను. కానీ మనో సౌందర్యానికి మరులుగొనే మగధీరులు ఈ కాలంలో కూడా మిగిలి ఉన్నారని ఇప్పుడే తెలుసుకున్నానే! పెళ్ళితో మొదలయ్యే ఈ మీ ప్రేమ కథ సుఖాంతమవ్వాలని మనసారా కోరుకుంటున్నాను గాయత్రీ! అన్నాను ఉద్వేగంగా.

సిగ్గుగా రెప్పలు వాల్చి బొడ్డు మల్లె పువ్వులా ముద్దుగా నవ్వింది గాయత్రి. ❋